## గ్రామ పంచాయతీ, అంగన్వాడీ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



6లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం




## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

గురువారం, 27, జూన్ 2024 | 7 పేజీలు


# తెలంగాణ ప్రజలకు సర్కార్ డబుల్ ధమాకా




**2 నెలల్లో కొత్త రేషన్ కార్డులు, ప్రతి మహిళకు నెలకు రూ...2500**

2లో..

శంకరపట్నం, జూన్ 26 (ప్రజా జ్యోతి) తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వెళ్తుంది. అధికారంలోకి రాగానే.. ముందుగా వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలు చేసింది. ఆ తర్వాత ఆరోగ్యశ్రీ మొత్తాన్ని 10 లక్షల రూపాయలకు పెంచింది. ఆ తర్వాత మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్‌తో పాటు.. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ హామీలను ప్రారంభించారు. ఈ ఏడాది అనగా 2024, మార్చి 1వ తేదీ నుంచి ప్రజలకు ఈ రెండు హామీలు అందుబాటులోకి వచ్చాయి. ఇక మహాలక్ష్మి పథకంలో మరో స్కీం పెండింగ్‌లో ఉంది. అదే 18 ఏళ్లు నిండిన మహిళలందరికి నెలకు 2500 రూపాయలు ఇచ్చే స్కీం. త్వరలోనే దీన్ని అమలు చేయబోతున్నట్లుగా కాంగ్రెస్ సర్కార్ ప్రకటించింది. అలానే తెల్ల రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి కూడా కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది.

# గ్రామాల వారీగా రుణమాఫీ



శంకరపట్నం, జూన్ 26 (ప్రజా జ్యోతి) : రుణమాఫీకి సంబంధించి అర్హులైన రైతుల జాబితా సిద్ధం చేయాలని వ్యవసాయశాఖ సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఆయా రైతుల జాబితాను బ్యాంకులతో కలిసి అధికారులు తయారు చేయాలని యోచిస్తోంది.

2లో..

- ఆజాబితాను బ్యాంకులు తనిఖీ చేయాలి.. గ్రామసభలో చర్చించాలి
- బంగారంపై ఉన్న పంట రుణాలూ మాఫీ.. కుటుంబంలో ఒక్కరికే వర్తింపు
- రుణమాఫీపై రాష్ట్ర వ్యవసాయశాఖ కసరత్తు
- మార్గదర్శకాల ఖరారులో నిమగ్నం
- రెండు మూడు బ్యాంకు ఖాతాలున్నా రెండు లక్షలే మాఫీ.
- త్వరలో మార్గదర్శకాలు విడుదల చేయనున్న వ్యవసాయశాఖ
- పీఎం కిసాన్ నిబంధనల ప్రకారం అర్హతల అమలుపై అస్పష్టత.

# గ్రామాల వారిగా రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి

అనంతరం గ్రామసభలో చర్చించి తుది జాబితా సిద్ధం చేస్తారని అధికారులు అంటున్నారు. పంట రుణమాఫీ మార్గదర్శకాలపై వ్యవసాయశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. త్వరలో మార్గదర్శకాలు ఖరారు చేయనున్న నేపథ్యంలో అందులో ఉండాల్సిన అంశాలపై వ్యవసాయశాఖ అధికారులు. తలమునకలయ్యారు. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీనాటికి పంట రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు రూ. 31 వేల కోట్లు ఖర్చు అవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించిన సంగతి విదితమే. రుణమాఫీ మార్గదర్శకాలు త్వరలో విడుదలవుతాయని కూడా సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో అందులో ఎలాంటి అంశాలు చేర్చాలన్న దానిపై అధికారులు చర్చిస్తున్నారు. గతంలో రుణమాఫీ అమలు సందర్భంగా విడు దల చేసిన మార్గదర్శకాలను కూడా అధ్యయనం చేస్తు న్నారు. దాదాపు అవే మార్గదర్శ కాలు ఉంటాయని వ్యవసాయ శాఖవర్గాలు అంటున్నాయి. పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని అంటున్నారు. పాస్‌పుస్తకం జత చేసి బంగారు రుణాలు తీసుకున్న వాటికి మాత్రమే.... అసలు, వడ్డీ కలిపి ఒక్కో కుటుంబానికి రూ. 2 లక్షల వరకు మాఫీ చేయనున్నారు. రైతు కుటుంబం అంటే..భార్య, భర్త, వారిపై ఆధారపడి ఉన్న పిల్లలను పరిగణనలోకి తీసుకుంటారు. ఒకటి కంటే ఎక్కువ బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకుంటే... వాటిని ఒకే గొడుగు కిందకు తీసుకురానున్నారు. గ్రామీణ బ్యాంకుల్లో పట్టాదారు పాస్ పుస్తకంతో కలిపి బంగారం తాకట్టు పెట్టి పంట రుణాలు తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ పథకం వర్తింపజేయాలని నిర్ణయించినట్టు సమాచారం. పట్టణ ప్రాంతాల్లో తీసుకున్న బంగారు రుణాలకు ఇది వర్తించదని తెలిపారు. గతంలో ఈ తరహా నిబంధనలనే అమలు చేశారు. ఇప్పు డు కూడా వాటినే అమలు చేయనున్నారు. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, కోఆపరేటివ్ క్రెడిట్ సంస్థలు (అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్‌లతో సహా), గ్రామీణ బ్యాంకులు రైతులకు పంపిణీ చేసిన రుణా లు, బంగారంపై తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తారు. అయితే పీఎం కిసాన్ నిబంధనల ప్రకారం అందులో ఉన్న అర్హతలను రుణమాఫీకి అమలు చేస్తారా లేదా అన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు. కొన్ని నిబంధనలను మాత్రం తీసుకుంటారని, పూర్తిగా దాన్నే రుణమాఫీ పథకానికి వర్తింపజేయరని అంటున్నారు. మార్గదర్శకాల్లో చేర్చాల్సిన అంశాల్లో ముఖ్యాంశాలు.. ' రైతులకు రుణమాఫీ అందజేయడానికి అర్హులైన లబ్ధి దారుల డేటా సేకరణ, ప్రాసెసింగ్‌కు పోర్టల్‌ను అభివృద్ధి చేయాలి. ' పంట రుణ బకాయిలున్న రైతుల జాబితాను సిద్ధం చేసి వాటిని బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వాటిని చెక్ చేయాలి. రెండు లక్షల వరకు పరిమితమైన రైతుల తుది జాబితాను బ్యాంక్ బ్రాంచీలో సిద్ధం చేయాలి. అందుకు సంబంధించిన ఒక కాపీని జిల్లా కలెక్టర్‌కు పంపాలి. అర్బన్, మెట్రోపాలిటన్ బ్యాంకులు, బ్యాంకు శాఖల పంట రుణాలు పొందిన బంగారు రుణాలు మాఫీ చేయరు. అయితే ఆయా బ్యాంకులు గ్రామీణ బ్రాంచీలు ఉంటే అక్కడ తీసుకున్న బంగారు రుణాలు మాఫీ చేస్తారు. కొంతమంది రైతులు ఒకే బ్యాంకుకు చెందిన ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు శాఖల నుంచి పంట రుణాలు తీసుకొని ఉండవచ్చు. అందువల్ల నకిలీ లేదా మల్టీపుల్ ఫైనాన్సింగ్‌ను తొలగిస్తారు. అందుకు జాయింట్ మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ ద్వారా మండల స్థాయిలో బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేస్తారు. రుణమాఫీకి అర్హులైన వారందరికీ వ్యవసాయ భూములున్నాయో లేదో ధ్రువీకరిస్తారు. ఒక రైతు కుటుంబానికి వివిధ బ్యాంకు ఖాతాలు ఉన్నా, పంటరుణం మొత్తం రూ. 2 లక్షల కంటే ఎక్కువ ఉంటే, అర్హత ఉన్న మాఫీ మొత్తం కుటుంబ సభ్యుల మధ్య దామాషా ప్రకారం విభజిస్తారు. తహసీల్దార్, ఎంఏఓ, ఎంపీడీఓలతో కూడిన మండల స్థాయి అధికారుల బృందం సంబంధిత గ్రామానికి చెందిన ఏఈఓ, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులు రైతు వివ రాలు సేకరిస్తారు. ఆయా రైతుల సమగ్ర సమాచారాన్ని ధ్రువీకరిస్తారు. సామాజిక తనిఖీ చేస్తారు. గ్రామసభ నిర్వహించడం ద్వారా బ్రాంచి మేనేజర్ అన్ని అభ్యంతరాలను తీసుకుంటారు. అనంతరం బ్యాంకుల రైతుల తుది జాబితా ప్రకటిస్తారు. ఆ జాబితాను కలెక్టర్‌కు పంపిస్తారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి బ్యాంకుల వారీగా, రైతుల వారీగా రుణమాఫీకి సంబంధించిన జిల్లా వివరాలు నమోదు చేస్తారు. దాన్ని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ)కి పంపిస్తారు. దాన్ని ఐటీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. బ్యాంకుల వారీగా, శాఖల వారీగా, గ్రామాల వారీగా రుణమాఫీకి అర్హులైన రైతుల వివరాలను వ్యవసాయశాఖ డైరెక్టర్‌కు పంపిస్తారు. రుణాలు ఇచ్చిన బ్యాంకులే రుణమాఫీకి అర్హులైన లబ్ధిదారుల అర్హత కచ్చితత్వానికి బాధ్యత వహించాలి. పంట రుణాన్ని మోసపూరితంగా తీసుకున్నట్టు లేదా రుణమాఫీకి అర్హులు కాదని తేలితే ఆ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తానని రైతు నుంచి ఒక హామీని వ్యవసాయశాఖ తీసుకోవాలి.

# తెలంగాణ ప్రజలకు సర్కార్ డబుల్ ధమాకా

మొదటి పేజీ తరువాయి

పెండింగ్ హామీల అమలకు రెడీ అయ్యింది క్రాంగెస్ సర్కార్. ఇన్నాళ్లు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. పలు హామీల అమలు ఆగిపోయింది. ఇప్పుడు అది పూర్తవ్వడంతో.. హామీల అమలు దిశగా అడుగులేస్తోంది. పలు హమీల అమలుకు సంబంధించిన విధివిధానాలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో మరో రెండు నెలల్లోగా అనగా జూలై, ఆగస్టు నాటికి మహిళలకు నెలకు 2500 రూపాయలతో పాటుగా తెల్ల రేషన్ కార్డుల మంజూరు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. రానున్న రెండు నెలల్లోగా ఈ స్కీమ్ అమలు చేయాలని సర్కార్ భావిస్తోందట. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే అనేక పథకాలకు తెల్ల రేషన్ కార్డు కీలకం కానుంది. అందుకే వాటి మంజూరుకు రెడీ అవుతున్నారు. అధికారులు ఇంటింటి సర్వే చేసి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు అందేలా చర్యలు తీసుకోబోతున్నారట. 18 ఏళ్ళు నిండిన ప్రతి పేద మహిళకు ఈ స్కీం వర్తించేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నారట. మహాలక్ష్మి పథకానికి తెల్ల రేషన్ కార్డుతో లింక్ ఉండటంతో ముందుగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసి ఆ తర్వాత ఈ స్కీం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు తెలుస్తోంది. ఇక రానున్న రెండు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి కానుందని తెలుస్తోంది.నిజానికి తెల్ల రేషన్ కార్డుల కోసం తెలంగాణ ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. రెండు నెలల్లో వీటిని అమలు చేస్తే.. జనాలకు ఎంతో ఊరట కలగనుంది. అలానే మహాలక్ష్మి స్కీమ్ అందరికీ వర్తించకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తెల్ల రేషన్ కార్డు ఉన్నా కూడా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఫించను పొందని మహిళలకు మాత్రమే ఈ సాయం అందుతుందని అంటున్నారు.

# మాదకద్రవ్యాలకు ప్రజలు,యువకులు బానిస వద్దు




**ఎసిపి శ్రీనివాస్ వెల్లడి**

**బోధన్,జూన్ 26(ప్రజా జ్యోతి) :** మాదక ద్రవ్యాలకు ప్రజలు, యువకులు బానిస కావొద్దని బోధన్ ఏసిపి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీన అంతర్జాతీయ దినోత్సవంగా లేదా ప్రపంచ మాదక ద్రవాల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా బుధవారం బోధన్ పట్టణంలో ఎసిపి శ్రీనివాస్, పోలీసు బృందం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా వివిధ విద్యా సంస్థల ప్రముఖులచే, విద్యార్థులచే పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి కొత్త బస్టాండ్,తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఆరోగ్య సంరక్షణను, ప్రాణాలను రక్షించే వాస్తవాలను పంచుకోవడానికి సంఘీభావం యొక్క భాగస్వామ్య స్ఫూర్తిని కొనసాగించడానికి ఇది ఒక రోజనీ,అన్నారు.ప్రజలు, ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలను స్వీకరించడం గానీ,అక్రమ రవాణా కు పాల్పడవద్దని సూచించారు.వాటికి దూరంగా ఉండి తమ జీవితాన్ని ఆరోగ్యంగా, తమ కుటుంబాలతో ఆనందంగా,ఆహ్లాదంగా గడపాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్ సిఐలు వీరయ్య,నరేష్,ఎస్సైలు నాగనాథ్,రామారావు, పోలీస్ బృందం,విద్యా సంస్థల ప్రముఖులు వైవి శ్రీనివాస్,చక్రవర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ టీఎస్ ఎంపీ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వం వర్ధిల్లాలి

**కోటగిరి, జూన్ 26, ప్రజా జ్యోతి.**



కోటగిరి మండలం బోధన్ డివిజన్ నిజామాబాద్ జిల్లా చలో రవీంద్రభారత్ హైదరాబాద్ జులై 7న ఎమ్మార్పీఎస్ పుట్టినరోజు పండగ జరుపుకోవడానికి రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయుల మేడి పాపన్న నాయకత్వంలో ఈ యొక్క జెండా పండుగ చేయడం జరుగుతున్నది కావున బుధవారం కోటగిరి మండలంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ మందుగల విద్యాసాగర్ జిల్లా ఉపాధ్యక్షులు దేగామ సాయిలు బోధన్ డివిజన్ అధ్యక్షులు ఏ నగేష్ , కోటగిరి మండల అధ్యక్షుడు సర్పంచ్ సాయిలు, కోటగిరి ఉద్యోగ సంఘాల నాయకుడు బుర్రల సాయన్న , కోటగిరి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సాయిలు, మండల ఉపాధ్యక్షుడు ఏ శ్రీనివాస్ , మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అందరు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ ఈ ఒక్క ఆవిష్కరణ చేయడం జరిగినది. జై మేడి పాపన్న జై జై మాదిగ భవదీయులు కోటగిరి మండల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఈరోజు ఎమ్మార్పీఎస్ టీఎస్ ఎంపీ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గారి నాయకత్వం వర్ధిల్లాలి కోటగిరి మండలం బోధన్ డివిజన్ నిజామాబాద్ జిల్లా చలో రవీంద్రభారత్ హైదరాబాద్ జులై 7న ఎమ్మార్పీఎస్ పుట్టినరోజు పండగ జరుపుకోవడానికి రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయుల మేడి పాపన్న గారి నాయకత్వంలో ఈ యొక్క జెండా పండుగ చేయడం జరుగుతున్నది కావున ఈరోజు కోటగిరి మండలంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ మందుగల విద్యాసాగర్ జిల్లా ఉపాధ్యక్షులు దేగామ సాయిలు బోధన్ డివిజన్ అధ్యక్షులు ఏ నగేష్ గారు కోటగిరి మండల అధ్యక్షుడు సర్పంచ్ సాయిలు గారు కోటగిరి ఉద్యోగ సంఘాల నాయకుడు బుర్రల సాయన్న గారు వారి కోటగిరి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సాయిలు గారు మరి మండల ఉపాధ్యక్షుడు ఏ శ్రీనివాస్ గారు మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అందరు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ ఈ ఒక్క ఆవిష్కరణ చేయడం జరిగినది. జై మేడి పాపన్న జై జై మాదిగ భవదీయులు కోటగిరి మండల కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ సీఐ గా పి.నవీన్

**భీమ్ గల్ జూన్ 26 ప్రజాజ్యోతి**




భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగపురం శ్రీనివాస్ ను బదిలీ చేస్తూ మల్టీ జోన్. 1 పోలీసు ఉన్నాతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల ఎన్నికలకు ముందు నిర్మల్ నుండి బదిలీ పై భీంగల్ సీ.ఐ గా వచ్చిన శ్రీనివాస్ ను మల్టీజోన్. 1 లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.మల్టీజోన్. 1 లో వెయిటింగ్ లో ఉన్న పి. నవీన్ ను భీంగల్ సీ.ఐ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భీంగల్ నూతన సీ.ఐ గా పి. నవీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

# బేస్మెంటు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి





● మున్సిపల్ కార్యాలయంలో ముందు సిపిఐ బీడీ కార్మికుల ధర్నా

**కోరుట్ల జూన్ 26 (ప్రజాజ్యోతి)**

బీడీ కార్మిక సంఘమునకు చెందిన ఖాళీ స్థలంలో మున్సిపల్ సిబ్బందితో బేస్మెంట్ గోడను కూల్చిన వార్డు కౌన్సిలర్ పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు బుధవారం రోజున సిపిఐ మరియు బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కోరుట్ల సబ్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ తిరుపతికి వినతి పత్రం అందజేశారు తదుపరి సిపిఐ నేతలు మాట్లాడుతూ 1976 సంవత్సరంలో సిపిఐ నేత బీడీ కార్మిక సంఘం జాతీయ నాయకుడు గారి ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 15 71 కోరుట్ల లో ఏడు గంటల స్థలాన్ని పార్టీ ప్రజా కార్మిక సంఘాల అవసరాల నిమిత్త ం ఖరీఫ్ చేసినారు అట్టి స్థలం ఇప్పటివరకు పార్టీ ఆధీనంలో ఉంది అచట పార్టీ జెండా గద్దె నిర్మించి మేడే కార్మిక ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుతున్నాం ఆ స్థలము అన్యాక్రాంతం అవుతున్న దృష్ట్యా తలాన్ని కాపాడుటకు పడమర రోడ్డు దక్షిణ రోడ్డు కిరువైపులా సిమెంటు రోడ్డు డ్రైనేజీ వెనుక ఆనుకొని ఉన్న సొంత స్థలంలో తాత్కాలికంగా బండరాయితో బేస్పేట్ నిర్మించడం జరిగింది. ఈ విషయం స్థానిక మున్సిపల్ కమిషనర్ గారికి కూడా పూర్తి వివరాలు తెలపడం జరిగింది ఈనెల 24 జూన్ 20 24 సోమవారం రోజున ఎలాంటి నోటీసు లేకుండా పార్టీ నేతలను సంప్రదించకుండా ఆ వార్డు కౌన్సిలర్ తప్పుడు సమాచారంతో మున్సిపల్ సిబ్బంది కూల్చివేసినారు తప్పుడు సమాచారం ఇచ్చిన వార్డు కౌన్సిలర్పై మున్సిపల్ సిబ్బందిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని జరిగిన దానికి నష్టపరిహారం చెల్లించాలని లేదా ఆ బేస్మెంట్ నిర్మాణం చేసి ఇవ్వాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ చెన్న విశ్వనాథం ములుగురి హనుమంతు బీడీ కార్మిక సంఘం జిల్లా నేతలు సుతారి రాములు శ్రీ గాద దేవదాస్ వెన్న మహేష్ ఉస్మాన్ బీడీ కార్మికులు పాల్గొన్నారు..






# క్రీడా పాఠశాల ప్రవేశానికి మండల స్థాయి ఎంపిక

**సుల్తానాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి):**





క్రీడా పాఠశాలలు హకీంపేట కరీంనగర్ ఆదిలాబాద్ లో 2024-25 సంవత్సరానికి గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు ఎం ఈ ఓ సురేందర్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి.దివాకర్ రత్నాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు ఎంపిక పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి 25 మంది విద్యార్థులు పాల్గొనగా ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. పోటీలలో ఎంపికైన విద్యార్థులు 29వ తేదీన పెద్దపల్లిలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా పదోన్నతి పై వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు సి కె. శ్రీవాణి, ఆసియా బేగం, టి.ప్రణయ్, జి.వెంకటేష్ లను సుల్తానాబాద్ మండల ఎస్ జి ఎఫ్ మరియు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డి .రమేష్ పీడీలు సంధ్య, శ్రీవాణి, ఆసియాబేగం, ప్రణయ్, వెంకటేష్, సునీత సిఆర్పి సదానందం విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు
## మన చారిటబుల్ ఆర్థిక సహాయం

**వేములవాడ (ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నాంపల్లి, తెలుగుపల్లె గ్రామానికి చెందినటువంటి దండు సమ్మయ్య ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యం పాలై మంగళవారం మరణించాడు. కనీసం ఉండడానికి ఇల్లు లేనటువంటి నిరుపేద కుటుంబం కావున వీరికి మన చారిటబుల్ ట్రస్ట్ నుండి 13,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది ఈకార్యక్రమం లో మోటూరి మధు మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.



# ఆర్జీ-3,ఏపీఏ డివిజన్లో
## సివిల్ పనులు పరిశీలించిన ఏజీఎం

**రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :**




ఆర్జీ-3,ఏపీఏ డివిజన్ లో సివిల్ పనులను బుధవారం రామగుండం ఏరియా సివిల్ ఏజీఎం పల్లెర్ల. నాగేశ్వర్ రావు పరిశీలించారు. ఈ డివిజన్ లో జరుగుతున్న సివిల్ పనుల గురించి ఆడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 డీజీఎం పి.వి.ఎన్.పద్మారాజ్, డీవై ఏస్.ఈలు పెద్దడ.రాజేంద్రప్రసాద్, రామకృష్ణా, ఈఈ సాయినాథు షిండే, ఏఈ బెల్లాల శ్రీనివాస్, విపీఆర్ కాంట్రాక్టర్ వి.ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి

**రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కాసేట్టి తిరుపతి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందాడు. ఈయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి ప్రాంతంలోని రేణిగుంట ఎయిర్ ఫోర్టులో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి కల్పించారు. పదోన్నతి పొందిన తిరుపతి ని తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అభినందనలు తెలిపారు.

# కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ని
## కలిసిన సీఎం పిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు

**రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :**



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నీ, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుధీర్ గురుడే, ఆశిష్ మూర్తి, సీఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 28న బేగంపేట గ్రామ తైబజారు వేలం

**రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** ఈనెల 28న మండలంలోని బేగంపేట గ్రామంలో తైబజారు నిర్వహణకు వేలం జరపనున్నట్లు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి బి.రామచందర్ రావు ప్రకటన జారీ చేశారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి వేయనున్న తైబజార్ వేలంనీ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వ్యక్తి స్థానిక బేగంపేట గ్రామస్తుడై ఉండి, 10వేల రూపాయలను నగరూపంలో కానీ, గ్రామపంచాయతీ కార్యదర్శి పేరున డిడిని గాని ఉదయం 9:30 గంటల వరకు డిపాజిట్ చేసి ఉండాలని తెలిపారు. వేలాన్ని దక్కించుకున్న వ్యక్తి మూడు రోజుల్లో పాడిన మొత్తంలో 50 శాతం చెల్లించాలని, మిగతా మొత్తాన్ని కిస్తిల రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వేలాన్ని దక్కించుకున్న కాంట్రాక్టర్ తైబజార్ నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలను పాటించానీ యెడల కాంటాక్ట్ ను రద్దు చేయబడునని పేర్కొన్నారు.

# ఎంతో మందికి పునర్జన్మనిస్తున్న ప్రాణదాత కటుకం గణేష్









- మనిషికి జన్మనిచ్చేది అమ్మ – పునర్జన్మ నిచ్చేది రక్తదాత
- యువకుల్లో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించిన కటుకం గణేష్
- 4250 పైగా రక్తదాతలను సేకరించిన గణేష్.
- 17 సంవత్సరాలుగా సేవలందిస్తున్న గణేష్
- రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉమ్మడి జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడిగా అవార్డు గ్రహీత
- సామాజిక సేవకుడు రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ తో ప్రజాజ్యోతి ప్రతినిధి తో ప్రత్యేక ఇంటర్వ్యూ...!

**కోరుట్ల జూన్ 26 (ప్రజాజ్యోతి)**

యువతలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు చేసిన ప్రయత్నం ఫలించింది. ఇప్పటివరకు మరికొంత యువతలో ఇంకా అపోహాలు తొలగి పోలేవు రక్తదాన ఆవశ్యకతను వివరించి రక్తదాతలను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రభుత్వ పక్షాన కూడా కార్యక్రమాలు గణేష్ నిర్వహించారు. గత 17 సంవత్సరాలలో నా విన్నపానికి స్పందించి సకాలంలో రక్తదానం చేసిన దాతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు.

● నా ఆలోచన కటుకం గణేష్..!

నా ఆలోచనకనుగుణంగా ముందడుగు వేసిన యువజనుల, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు మరువరానిది ప్రాణాలు నిలిపేది రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించేది రక్తం... అందుకే రక్తదానాన్ని ప్రాణదానంతో సమానమంటారు....

●ప్రాణాలు పోసే శక్తి మనకు ఉందా..?

అంతా దైవదీనం... అంటూ ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని చూసి నిట్టూరిస్తాము. కానీ ఒక రకంగా ప్రాణం పోసే శక్తి వైద్యులకే కాదు మనకు కూడా ఉందనే విషయాన్ని విస్మరిస్తున్నాము... రక్తదానంతో ఎందరికో జీవితాలను ఇవ్వగలరని, మరెందరికో పునర్జన్మను కల్పించే అవకాశం ఒక రక్తదాతకే ఉందనే విషయాన్ని యువతరం గుర్తుంచుకోవాలి. రక్తదానంపై నానాటికి యువతలో సరైన అవగాహన లేకపోవడం రక్తదానంపై భయానికి గురవడం ఇంకా ఉంది. కనుకనే ఇప్పటికీ అత్యవసర సమయాలలో సకాలంలో రక్తం అందక ఎందరో మృత్యువాతకు గురవుతున్నారు. రక్త నిధి కేంద్రాలలో సైతం రక్తం అందుబాటులో రక్తం లేకపోవడంతో అత్యవసర శాస్త్ర చికిత్సల సమయాలలో వైద్యులు సైతం శాస్త్ర చికిత్స చేసేందుకు వెనుకంజ వేస్తున్నారు. మరి అంతటి మహోన్నత రక్తదానంపై యువతలో అవగాహన కల్పిస్తూ గత 17 సంవత్సరాలలో వేలాదిమంది యువతతో రక్తదానం చేయించి రక్తదాన సంధానకర్తగా ముందుకు సాగుతున్నాను.

● కటుకం గణేష్ గురించి... జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, కోరుట్ల సిటీ కేబుల్ రిపోర్టర్ కటుకం గణేష్ 2007 సంవత్సరంలో కోరుట్ల పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పటల్లో ప్రసవ సమయంలో మహిళకు సకాలంలో రక్తం అందక కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ప్రత్యక్షంగా అక్కడే ఉన్న కటుకం గణేష్ చలించి వెంటనే ఓ మిత్రునితో రక్తదానం చేయించి తల్లి బిడ్డల సుఖ ప్రసవానికి దోహదపడ్డారు.

ఇలాంటి అత్యవసర సందర్భాలలో రక్తదాతలు అందుబాటులో ఉంటే ఎవరి ప్రాణాలైనా కాపాడవచ్చునే ఆయనలో ఆలోచన...

● బీజం పడింది ఇక్కడే...!

తన ఆలోచనకనుగుణంగా ప్రణాళిక రూపొందించుకున్న గణేష్ పట్టణంలోని యువజన, స్వచ్ఛంద సంస్థల సభ్యులను కలిసి రక్తదానంలో వారి బాగస్వామ్యతను తెలియపరిచారు.

గణేష్ ఆలోచనల కనుగుణంగా పట్టణంలోని యువజన సంఘాల సభ్యులు తమ తమ రక్త నమూనా వివరాలను ఆయనకు అందించారు. రక్తనమూనాలు తెలియని వారికి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సహకారంతో రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఇలా ఇప్పటివరకు వందలాది మంది రక్త నమూనాల వివరాలను వారి ఫోన్ నెంబర్లను సేకరించుకున్న గణేష్ నాటి నుండి నేటి వరకు ఎక్కడ రక్త దాతల విషయంలో వెనకంజ వేయలేదు గణేష్ విన్నపానికి స్పందించిన ఎందరో యువకులు రక్తదానంపై అవగాహన కల్పించుకుని స్వచ్ఛందంగా రక్తదానంపై తమ సుముఖతను తెలియపరుస్తూ తమ వివరాలను గణేష్ కు అందించారు అంతేకాకుండా అత్యవసర శాస్త్ర చికిత్సల సమయంలో, ప్రసవాల సమయంలో కూడా ప్రాణదాతలయ్యారు. ఈ ఉద్యమం కోరుట్ల పట్టణానికి పరిమితం కాకుండా జగిత్యాల, కరీంనగర్, మెట్ పల్లి, ఆర్మూర్, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు సైతం గణేష్ విన్నపంతో రక్తదానం చేసిన దాతలు ఇలా 2007 సంవత్సరంలో గణేష్ ప్రారంభించిన ఈ రక్తదాన ఉద్యమం గడిచిన 17 సంవత్సరాల కాలవ్యవధిలో పలు యువజన, స్వచ్ఛంద దాతల సహకారంతో సుమారు 4250 మందికి పైగా రక్త దానాలు పూర్తయ్యాయంటే ఇదొక్క అసాధారణ కార్యక్రమం అని అనుకోక తప్పదు. ఇంతటి ఆసాధారణ కార్యక్రమాన్ని చేపట్టి రక్తదాన సంధానకర్తగా తన ఆశయాన్ని నెరవేర్చుకున్న కటుకం గణేష్... సామాజిక దృక్పథానికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా–2015 సంవత్సరంలో ఆనాటి ఆర్థిక శాఖ మంత్రి, ఇప్పుడు ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడిగా –2015 లో అవార్డును అందుకున్నారు. అలాగే ప్రొఫెసర్ జయశంకర్ స్మారక రాష్ట్రస్థాయి పురస్కారం, కాళోజీ పురస్కారం, గ్రామీణ కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కార్ అవార్డు, కోరుట్ల కు చెందిన ఈ తరం యూత్ ద్వారా బెస్ట్ బ్లడ్ మోటివేటర్–2010 అవార్డు, జగిత్యాల కళాశ్రీ వారిచే రాష్ట్రస్థాయి అవార్డు, కోరుట్ల కు చెందిన శాంతి యూత్ ద్వారా సామాజిక సేవకుడిగా ఉగాది పురస్కారం, రక్తదానంపై విశేష కృషి చేస్తూ యువతలో అవగాహన కల్పించినందుకు ఐ.బి యూత్ వారి ఆధ్వర్యంలో సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు పురస్కారం అందుకున్నారు. అలాగే కేరళ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో సినీ నటుడు శివారెడ్డి చేతుల మీదుగా జీవిత సాఫల్య పురస్కార్ అవార్డు అందుకున్నారు. మెట్ పల్లి స్నేహాలయ యూత్ ద్వారా రక్తదాన అవార్డు, జగిత్యాల జిల్లా యువజన సంఘాల సమితి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు, ఆహా ఫౌండేషన్ ద్వారా సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు. కోరుట్ల ఒకినోవ మార్షల్ ఆర్ట్ వారి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు, తెలుగు వెలుగు ఫౌండేషన్ ద్వారా జాతీయ మహానంది అవార్డును–2022 వేములవాడలో అందుకున్నారు. అంజలి మీడియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న2023 అవార్డు, జీర్డ్స్ సేవా పురస్కార్2024 అవార్డు, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్ అసోసియేషన్ వారు విశిష్ట రక్తదాన సంధానకర్త అవార్డు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారక పురస్కార్2024 అవార్డు, అందుకున్నారు. అంతేకాకుండా ఇలా చెప్పుకుంటూ పోతుంటే కోరుట్ల పట్టణంలో రక్తదానంలో చేస్తున్న కృషిని గుర్తించి మరెన్నో అవార్డులు కటుకం గణేష్ కు వివిధ ప్రముఖులచే, స్వచ్ఛంద సంస్థలచే, యువజన సంఘాలచే, ఇలా ఎన్నో ఎన్నెన్నో అవార్డులను, ప్రశంసలను, పురస్కారాలను గణేష్ అందుకున్నారు.

● ప్రజల మాట.ప్రముఖుల మాట. ప్రతి ఒక్కరి నోట.. ఇంకా అదే ఉత్సాహంతో ఇప్పటివరకు కూడా సేవా రంగంలో ముందు నిలవడం నిజంగా గర్వకారణం... సాధించాలనే తాపత్రయం ఉంటే అద్భుతాలు సృష్టించగలం అనే నానుడికి తగినట్లు గణేష్ కార్యాచరణ వేలాదిమందికి ప్రాణాలు పోసిందంటే గణేష్ యొక్క కృషి,పట్టుదలను ఈ సందర్భంగా ఆయనను మనస్ఫూర్తిగా అభినందించాల్సిందే... ప్రత్యేకంగా పురస్కారాలు, ప్రశంసాలు, సన్మానాలు కన్నా గొప్పగా ప్రాణాపాయ స్థితిలో అత్యవసర సమయాల్లో సమయానికి రక్తాన్ని ఏర్పాటు చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడి వారి కుటుంబ సభ్యుల గుండెల్లో చిరకాలంగా నిలిచిపోయారు అనడానికి ఎలాంటి సందేహం లేదు.

● ఈ ఇంటర్వ్యూలో ప్రజాజ్యోతి ప్రతినిధి తో సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ మాట్లాడుతూ ఒక మనిషికి అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడు... కాబట్టి ప్రతి యువత వయసుతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన యువకుల నుండి 50 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయొచ్చు దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరో ప్రాణాన్ని కాపాడి ప్రాణదాతగా నిలబడి మీ జీవిత ధ్యేయాన్ని సాధించాలని నా విన్నపానికి స్పందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన రక్తదాతలకు మనస్ఫూర్తిగా నా యొక్క పాదాభివందనాలు తెలియజేస్తున్నాను...

# బొగ్గు ఉత్పత్తిలో ఎస్ డి ఎల్ యంత్రాలే కీలకం

## సింగరేణి ఆర్జీవన్ జీఎం శ్రీనివాస్

**గోదావరిఖని , జూన్ 26, (ప్రజాజ్యోతి)**

బొగ్గు ఉత్పత్తిలో ఎస్ డి ఎల్ యంత్రాలు కీలకంగా మారాయని సింగరేణి ఆర్ జీవన్ జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆర్ జీవన్ జిడికే 1%ం%3 ఇంక్లైన్ లో నూతనంగా 6 యస్.డి.యల్ యంత్రాలను ఏర్పాటు చేశారు .ఆర్జీ.1 జియం చింతల శ్రీనివాసు ముఖ్య అతిథిగా హాజరై యంత్రాలను ప్రారంభించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాటిని గనిలోకి ప్రవేశపెట్టారు . ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ గతంలో ఉన్న జిడికే 1%ం%3 ఇంక్లైన్ లోని యంత్రాల లైఫ్ టైం (జీవితకాలం) ముగిసినందున నూతన యస్.డి.యల్ యంత్రాలను ఒక్కొక్కటి సుమారు రూ. 60 లక్షలతో రూ. 3 కోట్ల తో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ యస్.డి.యల్ యంత్రాల వలన భవిష్యత్తులో నిర్దేశిత లక్ష్యాలు,రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను ఏ ఆటంకము లేకుండా సజావుగా సాగాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు పేర్కొన్నారు. ఈ యంత్రాల ద్వారా రక్షణకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం రాంమోహన్, ఏరియ ఇంజనీర్ డి.వెంకటేశ్వర్ రావు, ఏజంట్ బి. సైదులు, ఎజియం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయణ, ఏరియా రక్షణ అధికారి బైద్య, యస్.ఓ.యమ్ రమేష్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సీనియర్ పివో శ్రావణ్ కుమార్ గుర్తింపు సంఘం ఏఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి మద్ది ఎల్లయ్య, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, నాయకులు, స్వామి, జాయింట్ సెక్రటరి రంగు శ్రీను, ఏరియ సర్వే అధికారి, ప్రభాకర్,పిట్ సెక్రటరి మానాల శ్రీనివాస్,బి .రాజయ్య-ఓఎస్ పాల్గొన్నారు.



# మత్తుపదార్థాల పూర్తిస్థాయిలో నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అవసరం





## డ్రగ్స్, గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు
## గంజాయి రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం
## జిల్లా ఎస్ పి అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 26 ( ప్రజాజ్యోతి ) :**

ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కొత్త బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం %జీచీఖ% ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ... ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు- బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ యువతకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన కల్పించటంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ కళాబృందం జిల్లా లో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. డ్రగ్స్ కు అలవాటు పడిన తర్వాత బాధపడితే ప్రయోజనం లేదని భవిష్యత్తు ను అందకారంలోకి నెట్టిన వారవుతారని అన్నారు. మాదకద్రవ్యాలు అమ్మడం, సేవించడం రెండు నేరమని అన్నారు.నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని వివిధ శాఖల అధికారులతో కలిసికట్టుగా పని చేసి డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు , డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, రూరల్ సి. ఐ కృష్ణారెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్. ఐలు, ఎక్సైజ్ అధికారులు, ఇతర శాఖ అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ, అంగన్వాడీ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**జగిత్యాల ప్రతినిధి : జూన్ 26 ( ప్రజాజ్యోతి ):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామ పంచాయతీని, అంగన్ వాడి సెంటర్ ను, ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతి ద్వారా పంపిణీ మందులు దేనికోసం ఇస్తున్నారు, ఇక్కడ ఎంత మంది పేషెంట్లు ఉన్నారు, బి. పి,, షుగర్ వ్యాధి ఉన్నవారికి మందులు పంపిణీ చేస్తున్నారా, వారికి సంబంధించిన టెస్టులు నిర్వహిస్తున్నారా లేదా అని పల్లె డాక్టర్ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలలో రికార్డుల నమోదు సరిగా ఉన్నాయా లేదా అని రికార్డులను పరిశీలించారు. హరిత హారంలో భాగంగా నర్సరీ మొక్కలను కలెక్టర్ పరిశీలించి ఎన్ని మొక్కలు ఉన్నాయి, ఏ మొక్కలు ఎక్కువగా పంపిణీ జరుగుతుంది, ఇంట్లో పెంచుకునే మొక్కలు ఏమేమి ఉన్నాయి అని అడిగారు. మొక్కలకు నీరు పోసి సంరక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అంగన్ వాడి సెంటర్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లలకు సంబంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారు రోజు వస్తున్నారా అని వారి అటెండెన్స్ వివరాలను కలెక్టర్ చెక్ చేశారు. రోజు వారికి ఇచ్చే ఆహార మెనూను, వయస్సుకు తగ్గట్టుగా పొడవు, బరువు ఉన్నారా, వారికి దేనికి సంబంధించిన ప్రోటీన్స్ ఆహారం ఇస్తున్నారు, బరువు తక్కువగా ఉన్న వారికి బాలామృతం ఇస్తున్నారా లేదా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని, లైటింగ్ కూడా సరిగా లేదని చీకటిగా ఉందని పిల్లలకు ఇబ్బంది కలుగుతుందని వెంటనే తగిన మరమ్మతులు చేయడానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్ వాడి సెంటర్లో గర్భిణీలు, బాలింతలు ఎంతమంది ఉన్నారు, వారికి సంబంధించిన వివరాలను, వారికి పంపిణీ చేసే ప్రోటీన్స్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉనా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను కలెక్టర్ విజిట్ చేసి ఎంత మంది పేషెంట్స్ ఉన్నారు వారికి దేనికి సంబంధించిన మందులు పంపిణీ చేస్తున్నారు, సిబ్బంది ఎంత మంది ఉన్నారు, స్టాక్ అందుబాటులో ఉందా లేదా అని తెలుసుకుని రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఉన్న గడికోట ఎంపీపీస్ స్కూల్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్ లో ఎంత మంది పిల్లలు ఉన్నారు, పిల్లలకు యూనిఫామ్స్ ఇంకా ఎందుకు పంపిణీ చేయలేదని, వెంటనే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేయకుండా మధ్యలో ఎందుకు వదిలేశారని వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంతమంది విద్యార్థులకు ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారని, పిల్లలకు అర్థమయ్యే విధంగా నాణ్యమైన చదువు నేర్పిస్తున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసకున్నారు. అదే విధంగా రాయికల్ మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను, చెరువులను కలెక్టర్ పరిశీలించారు. ముంపు ప్రాంతాలలో గల చెరువును కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా, ఇండ్లలోకి నీరు వెళ్ళకుండా నీటిని దారి మల్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బోర్నపల్లిలో ఇసుక డంపును కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, డిప్యూటీ సి.ఈ.ఓ. రఘువరన్, ఎమ్మార్వో మహమ్మద్ ఖయ్యూం, ఎంపీడీఓ, ఎం.పి.ఓ, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మేం వృద్ధ దంపతులం
# మాకు నివాసం కల్పించండి

**ముస్తాబాద్ జూన్ 26(ప్రజాజ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో వృద్ధ దంపతులు దండ్ల లక్ష్మి లక్ష్మయ్య నివాసం ఉండగా ఇటీవల ఈదురు గాలుల వర్ష బీభత్సానికి ఇల్లు కుప్పకూలింది ఆ వృద్ధ దంపతులు కవర్ కప్పుకొని కాలమెల్ల తీస్తున్నారు.అయితే అదే ఇంటి స్థలంలో రేకుల ఇల్లు నిర్మించుకుందామని పని ప్రారంభిస్తే గ్రామపంచాయతీ అధికారులు ప్రభుత్వ భూమి రోడ్డుకే వెళుతుంది.ఈ స్థలంలో ఇల్లు నిర్మించుకోరాదని అధికారులు తెలిపారు ఆ వృద్ధ దంపతులు కన్నీరు మున్నీరు అవుతూ మీడియా ముందు తమ గోడును విన్నవించుకున్నారు గత 30 సంవత్సరాల నుండి ఇదే ఇంటి స్థలంలో నివాసం ఉంటున్నామని ఇటీవల వర్ష బీభత్సానికి ఇల్లు కుప్పకూలిందని ఆవేదన వ్యక్తం చేసారు.మాకు ముగ్గురు కుమారులు బతుకుదెరువు కోసం అక్కడక్కడ బతుకుతున్నారు మేము ఇక్కడనే ఉంటూ ప్రభుత్వం ఇచ్చే పింఛన్ ద్వారా బతికేస్తున్నామని, గుంటెడు భూమి మాకు లేదని ఆ వృద్ధులు కన్నీటి పర్వతమయ్యారు.మాకు రేకుల షెడ్డు తీసుకునేందుకు అధికారులు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి బాధ్యత

**- ఎస్సై అశోక్**

**రుద్రంగి జూన్ 26 ప్రజా జ్యోతి:**



డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి బాధ్యతని రుద్రంగి ఎస్సై అశోక్ అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రుద్రంగి పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి స్థానిక అంబేద్కర్ చౌక్ నుండి ఇందిరా చౌక వరకు డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందిర చౌక్ కూడలిలో విద్యార్థులచే మానవహారం నిర్వహించి ఆంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేశారు.గంజాయి,మత్తు మందు రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు.గ్రామీణ ప్రాంత యువత మంచి మార్గం లో నడవాలని, చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను అలవాటు చేసుకోకుండా ఉండాలని అలాగే ద్విచక్ర వాహనం డ్రైవ్ చేసే సమయంలో హెల్మెట్ ధరించి బైక్ నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపారాదన్నారు.అలాగే డ్రగ్స్ మాదకద్రవ్యాలకు సంబంధించిన వివరాలు తెలిసినచో సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని అందుబాటులో లేనియెడల టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబర్ కి డయల్ చేసి తెలపాలని సూచించారు ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యార్థని విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు,సంబంధిత పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

